


వేములవాడ: చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు పలుకుతున్న పట్టణ నాయీబ్రాహ్మణుల యూత్; బీఆర్ఎస్‌లో చేరిన భీమారం మండలం రంగాపూర్ అంబేద్కర్ సంఘం సభ్యులు

# మా మద్దతు మీకే

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు యువత మద్దతు
- ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందజేసిన కుల సంఘాల నాయకులు
- ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు




కోనరావుపేట: మామిడిపల్లిలో ఇంటింటా తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు, వెంకట్రావుపేటలో సర్పంచ్ సంతోష్‌కు తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న రజక సంఘం సభ్యులు

వేములవాడ, నవంబర్ 1: కుల సంఘాలు, యువకులు పెద్ద ఎత్తున వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు తెలుపుతూ జై కొడుతున్నారు. బుధవారం వేములవాడలోని లక్ష్మీనరసింహారావు నివాసంలో వేములవాడ పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణ యూత్ సభ్యులు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ ఆధ్వర్యంలో చల్మెడకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. భీమవరం మండలం రంగాపూర్ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం సభ్యులు బంగారు దీపక్ , కుమారస్వామి, గంగరాజు, ప్రసాద్ బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ హామీ పత్రాన్ని అందజేశారు. కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం సభ్యులు జడ్పీటీసీ నాగం భూమయ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడు మారుపాక బక్కయ్య, శ్రీకాంత్, గంగాధర్, సతీశ్, నర్సయ్యతో 30 మంది పార్టీలో చేరి తమ మద్దతును తెలిపారు.

### చల్మెడ కు మద్దతుగా ప్రచారం

రుద్రంగి, నవంబర్ 1: మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, జమీలాబేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, గొల్లెం నర్సింగ్, దుబ్బ రవి, బోయిని చంద్రయ్య, మంచె రమేశ్, మీసాల అజయ్ పాల్గొన్నారు.

### చల్మెడను అసెంబ్లీకి పంపుదాం

చందుర్తి, నవంబర్1: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును అసెంబ్లీకి పంపుదామని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు భూక్యా గబ్బర్‌సింగ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన దేవునితండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి నిధులు కేటాయించిన ప్రభుత్వాన్ని మరువొద్దని సూచించారు. ఇక్కడ సర్పంచ్ శేరిలాల్, సింగిల్‌విండో డైరెక్టర్ పూల్‌సింగ్, మాజీ సర్పంచ్ శత్రులాల్, గ్రామాధ్యక్షుడు అజ్మీరా చంద్ర, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సూర్యకిరణ్, వార్డు సభ్యుడు భూక్యా రాజు నాయక్, నాయకులు భూక్యా గోపాల్, పూల్ సింగ్, గన్యా నాయక్, తిరుపతి, రాజేందర్, రాజు, సుధాకర్, రవి, మల్లేశం, సురేశ్, సూర్య ఉన్నారు.



మేడిపల్లి: పోరుమల్లలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

### కారు జోరు...గులాబీ హోరు

కోనరావుపేట, నవంబర్ 1: మండలంలోని మామిడిపల్లి, కొలనూర్‌లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ అగ్రహారం ఆలయ మెంబర్ తాళ్లపల్లి సతీశ్‌గౌడ్, నేతలు వీరవేణి తిరుపతి యాదవ్, బుర్ర పావన్‌గౌడ్, వార్డు సభ్యులు తక్కళ్ల ఎల్లారెడ్డి, గ్రామాధ్యక్షుడు జవ్వాజి మల్లయ్యగౌడ్, నేతలు పన్నాల లక్ష్మారెడ్డి, రవీందర్, రాములు ఉన్నారు.

### చల్మెడకు జై కొట్టిన రజకులు

వెంకట్రావుపేటకు చెందిన రజక సంఘం నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంఘ సభ్యులతో పాటు మహిళలు చల్మెడకు ఓటు వేస్తామని తీర్మాన పత్రం అందజేశారు. ఇక్కడ సర్పంచ్ మంతెన సంతోష్, రజక సంఘం అధ్యక్షుడు సందు రవి, మాదిగ సంఘం అధ్యక్షుడు కుమ్మరి పోశయ్య పాల్గొన్నారు.

### పోరుమల్లలో..

మేడిపల్లి, నవంబర్ 1: పోరుమల్లలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. అలాగే మేడిపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులతో ఎంపీటీసీ మకిలి దాస్ సమావేశమై బీఆర్ఎస్ మద్దతు ఇవ్వాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ ఈర్నాల సంపత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు దోనకంటి వంశీరావు, సల్లూరి నారాయణగౌడ్, ఎండీ అజీముద్దీన్, తిరుపతి, జంబుక సాయి, మధు, రాజేంధర్, గడ్డం జలంధర్, మహేశ్, దేశవేని కృష్ణ పాల్గొన్నారు.




చందుర్తి: దేవునితండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు, నర్సింగాపూర్‌లో చల్మెడకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న పద్మశాలీ సంఘ సభ్యులు

## బీఆర్ఎస్‌లో చేరిన బ్లూస్టార్ యూత్



మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో బ్లూస్టార్ యూత్ సభ్యులు

కథలాపూర్, నవంబర్ 1: భూషణరావుపేట గ్రామానికి చెందిన బ్లూ స్టార్ యూత్ సభ్యులు బుధవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు యూత్ సభ్యులు పేర్కొన్నారు. భూషణరావుపేటలోని బాపురెడ్డి నివాసంలో 50 మంది బ్లూ స్టార్ యూత్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి లోక బాపురెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, రైతు సమితి మండల సభ్యుడు బద్దం మహేందర్‌రెడ్డి, బ్లూస్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

కోనరావుపేట, నవంబర్ 1: మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా షీ టీమ్స్ పనిచేస్తుందని ఏఎస్ఐ ప్రమీల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షీ టీంపై అవగాహన కల్పించారు. విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా డయల్ 100 ద్వారా తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ఇందిర తదితరులు ఉన్నారు.

## షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

రుద్రంగి, నవంబర్ 1: మండల కేంద్రంలో రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ప్రజలకు ఉచితంగా షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 320 జీ జిల్లా క్యాబినెట్ మెంబర్ తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంచె రమేశ్ మాట్లాడుతూ షుగర్ వ్యాధి వచ్చిన వారు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. ఈ రోజు నుంచి 30 రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం గ్రామంలోని వివిధ కూడళ్లలో ప్రజలకు రక్త పరీక్షలు చేసి రక్తంలో గ్లూకోజ్ ఎంత శాతం ఉందో తెలియజేస్తామని చెప్పారు. 150 మందికి ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, 15 మందికి వ్యాధి నిర్ధారణ కాగా వారిని దవాఖానలో చూయించుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బండి యాదగిరి, కొమురె శంకర్, అంబటి శంకర్, కర్ణవత్తుల దేవేందర్, గోడికార్ హిరోజి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

కోనరావుపేట, నవంబర్ 1: మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని వైద్యుడు వేణుమాధవ్ బుధవారం తనిఖీ చేశారు. ఏఎన్ఎంతో పాటు ఆశ వర్కర్లు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సరైన సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ సూపర్‌వైజనర్ శ్రీదేవి, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## యువకుడికి సన్మానం

రుద్రంగి, సెప్టెంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల ఫలితాల్లో రుద్రంగికి చెందిన ఆకుల నవీన్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. బుధవారం తూర్పువాడ మున్నూరుకాపు యూత్ సంఘం సభ్యులు ఆకుల నవీన్‌ను సన్మానించి మాట్లాడారు. ఆకుల నవీన్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సభ్యులు పిప్పరి మోహన్, పుప్పాల భాస్కర్, అంగల మల్లేశం, అకుల భూమరెడ్డి, లోక గణేశ్, బింగిశెట్టి వెంకటేశ్, శెట్టి గంగాధర్, బొమ్మెన గంగాధర్, ఒడ్డాటి శ్రీధర్, బల్గం శ్రీధర్, అలువాల నితిన్, బొమ్మెన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భూషణరావుపేటలో కులసంఘాల మద్దతు

కథలాపూర్, నవంబర్ 1:మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన మూడు కులసంఘాలు బుధవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు మద్ధతుగా ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం, శాలివాహన సంఘం, రజక సంఘం సభ్యులు కారు గుర్తుకే ఓటు వేస్తామని..వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనృసింహరావును భారీ మోజార్టీతో గెలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లంబడి సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బద్దం మహేందర్‌రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, తీట్ల శంకర్, బొప్పారాతి రామకృష్ణ, పుర్కుటపు గంగారెడ్డి, తరి రమేశ్, గడ్డం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న భూషణరావుపేట గంగపుత్ర, శాలివాహన సంఘం సభ్యులు